# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 11 మార్చి 2026




## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు

**చింతపల్లి, మార్చి 10(నినాదం )**

మండలంలోని తీదేడు గ్రామంలోని గుట్టపై కొలువైవున్న శ్రీభవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం జరిగిన రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వ ర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.సుభిక్షంగా పంటలు పండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత అలివేలు సంజీవరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి ,ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్ కుమార్, ఎండి సిరాజ్ ఖాన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అల్లంపల్లి నరసింహ,వద్య దేవేందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ, మాజీ సర్పంచులు కాయితీ జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,పున్న వెంకటేష్, గుండ్లపల్లి నరసింహారెడ్డి,కాసారపు శ్రీనివాస్,ఎండి సిద్ధిక్ బాబా, ఎల్లంకి రాధాకిషన్,నర్సిరెడ్డి, కొరివి యాదగిరి, బాలమియ, గుణమోని కొండల్, కుర్మపల్లి, ఎం. మల్లేపల్లి సర్పంచులు కట్ట మహేష్,ముద్దం మల్లేష్, గడియ గౌరారం ఉపసర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అన్నారం డౌన్ స్ట్రీమ్‌లో పైసా వసూల్

### సన్న ఇసుక దొడ్డు ఇసుక అంటూ అడ్డగోలు దోపిడి
### చోద్యం చూస్తున్న టీజీఎండిసి

**మహాదేవపూర్ మార్చి 10, (నినాదం):**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినఅన్నారం బ్యారేజ్ వద్ద డిస్కిల్టేషన్ పేరిట జారీ చేసిన ఇసుక రీచ్ లలో డౌన్ స్ట్రీమ్ వద్ద కాంట్రాక్టర్లు దోపిడి మార్గాన్ని ఎంచుకున్నారు. ఇసుక రీచ్ లకు వస్తున్న లారీల వద్ద సన్న ఇసుక కావాలా దొడ్డు ఇసుక కావాలా అంటూ సన్న ఇసుకకు ఒక్కరేటు దొడ్డు ఇసుక కు ఒక రేటు నిర్ణయించి పైసా వసూల్ కు పాల్పడుతున్నారు. సన్న ఇసుక కావాలంటే 2000 ల నుండి 2500 ల రూపాయల వరకు, దొడ్డు ఇసుక కావాలంటే 1500 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ లారీ డ్రైవర్ల వద్ద వసూలు కు పాల్పడుతున్నారు.లారీల డ్రైవర్లు ఓనర్లు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచక అడిగినంత ఇచ్చి ఇసుక నింపుకొని వెళుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి లోడింగ్ చార్జీలు తీసుకోకుండా లారీలలో ఇసుక నింపాలని ఓవైపు ప్రకటిస్తున్న ఇసుక రీచ్ ల్లో కాంట్రాక్టర్లు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ఇష్టరాజ్యంగా ఇసుక రీచులను నడిపిస్తూ అందిన కాడికి దండుకుంటుండడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**పట్టించుకోని టీజీఎండిసి**

ఇసుక రీచ్ లలో జరుగుతున్న దోపిడీని సంబంధిత టిజీఎండిసి అధికారులు మాత్రం తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తుండటం పట్ల పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగంగానే ఇసుక రీచ్ ల వద్ద అందిన కాడికి దోచుకుంటున్న పట్టించుకోవాల్సిన టీజీఎండిసి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లోడింగ్ చార్జీల పేరిట వసూళ్ల పాల్పడుతున్న ఇసుక రీచ్‌లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వేసవికాలంలో విద్యుత్తుకు అంతరాయం లేకుండా మరో రెండు ట్రాన్స్ఫార్మర్లు

**సిద్దిపేట మార్చి 10 (నినాదం)**

నర్మెటలో విద్యుత్ అంతరాయం లేకుండా గ్రామ పంచాయతీ పాలకవర్గం మండల ఏఈ, డిఈ ఏ డి లను కలువగా వెంటనే స్పందించి మంగళవారం నాడు మరమ్మతులు చేపట్టారు. వచ్చేది వేసవికాలం కాబట్టి నర్మెట్ట గ్రామ ప్రజలు విద్యుత్ వినియోగంలో కాలంలో మరింత ఎక్కువ వినియోగించుకుంటారు. కావున ఉన్న ట్రాన్స్ఫారాల పైన లోడ్ ఎక్కువ అయి విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని ఆలోచనతో ముందస్తుగా సమ్మర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 25 కేవిల 2 ట్రాన్స్ఫరాలను కొత్తగా అమర్చరని కరెంటు డిపార్ట్మెంట్ వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ లైన్మెన్లు సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసిలు,బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత బస్టాండ్ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**అమరచింత, మార్చి 10, (నినాదం):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వేస్ట్ టు ఆర్ట్ కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు నిర్వహించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేశారు. కమిషనర్ ప్రజా ప్రతినిధులు అధికారులు చీపురు పట్టి బస్టాండ్ ఆవరణను శుభ్రం చేశారు.ఆయా వార్డులలో కాలువలలోని బురదను తొలగించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నూరుల్ నదీమ్, 4వ వార్డు కౌన్సిలర్ , 6వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకలి రాములు , 7 వ వార్డ్ కౌన్సిలర్ చెన్నం శెట్టిమాధవి, పట్టణ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్రెడ్డి అరుణ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ శ్యాం కుమార్, ప్రకాశం, జింక రవి ప్రజాప్రతినిధులు, కార్యాలయపు సిబ్బంది ఆర్ పి లు, మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరైన బాల్క సుమన్

**చెన్నూర్ మార్చి 10(నినాదం)**

ఉద్యమాల ద్వారానే రాజకీయాల్లో ఎదిగాను కేసులకు భయపడే ప్రసక్తే లేదు న్యాయస్థానంపై నమ్మకం ఉంది ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది అని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని మంత్రి వివేక్ కేతన పెళ్లిలో ప్రజలు ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కి నాపై అక్రమ కేసులు బనాయించి 16 రోజులు జైలు శిక్ష అనుభవించే విధంగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాక్షసానందాన్ని పొందుతున్నాడు వారసత్వ రాజకీయాల నుండి రాలేదని ఉస్మానియా సాక్షిగా పోరాటాల ద్వారానే నాయకునిగా ఎదిగినానని అక్రమ కేసులకు భయపడేది లేదని అభివృద్ధి గురించి ప్రజల తరపున



పోరాటాలు తప్పవు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని ప్రజలలో తిరగాలని ఆయన అన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఓటు హక్కు కల్పించాలని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని టిఆర్ఎస్




పార్టీ నాయకులు గెలిపించుకుంటే రాజ్యాంగ విరుద్ధంగా అక్రమ మార్గంలో చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పదవులు పొందాలని చూస్తున్న వివేక్ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు...

## మసీదు ఈద్గాలలో పారిశుధ్య పనులు త్వరగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతి పత్రం అందజేసిన వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్





**చెన్నూర్ మార్చి 10(నినాదం):**

పవిత్ర రంజాన్ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గంలోని మున్సిపల్ కమిషనర్లను, త్వరగా సానిటేషన్ పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా చెన్నూర్ అసెంబ్లీ పరిధిలోని ఈద్గాహ్‌లు, మసీదులు మరియు ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనింగ్ మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాహ్‌లు, మసీదులు మరియు ఖబ్రస్తాన్‌లలో శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం మరియు అవసరమైన ఇతర సదుపాయాలు కల్పించాలని మహమ్మద్ ఇలియాజుద్దీన్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్లు మరియు ఎంపీడీవోలను ఆదేశిస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఈద్గాహ్‌లు, మసీదులు మరియు ఖబ్రస్తాన్‌లలో అవసరమైన శుభ్రత మరియు పారిశుధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు రంజాన్ మాసంలో ప్రజలు ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు సూచించినట్లు తెలిపారు ఇలా చేయడం వల్ల నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని మహమ్మద్ ఇలియాజుద్దీన్ పేర్కొన్నారు...



## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

### క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

**చేగుంట: మార్చ్ 10 (నినాదం)**

చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట మండలం శివారుల గల బంగారమ్మ టెంపుల్ సమీపంలో కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన చెట్టుకు ఢీకొనగా అందులో గల ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించినాడు మరొక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండి హాస్పటల్కి తరలించినారు సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు అదేవిధంగా కే సు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు



## నల్లబెల్లి మండలంలో పలు గ్రామాల్లో పరామర్శలు

### మృతుల కుటుంబాలను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నల్లబెల్లి, మార్చి 10 (నినాదం):**

వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలానికి చెందిన పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ వారి బాధలో తాము కూడా భాగస్వాములమని తెలిపారు.మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జి మామిండ్ల మోహన్ రెడ్డి, మామిళ్ల ఇంద్ర రెడ్డి తండ్రి మామిండ్ల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పంతులుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్నూరి కొంరెల్లి తల్లి కర్నూరి మల్లికంబ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 9వ రోజు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మృతులకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన కొలగాని రాంబాబు తండ్రి కొలగాని సాంబయ్య ఇటీవల మరణించగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నల్లబెల్లి మండలంలోని ముచింపుల్ల తండాకు చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకుడు జాటోత్ రవి తండ్రి జాటోత్ రాజ్యా నాయక్ నామాల ఉప్పమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి మృతులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, నల్లబెల్లి మండల మాజీ పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మృతులకు నివాళులు అర్పించారు. నాయకులు మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.





## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి, మార్చి 10 (నినాదం):**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం సమ్మక్క క్రాస్ రోడ్ వద్ద ఉన్న కేజీబీవి పాఠశాలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ నాలుగు రోజులు విద్యార్థులకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన మంత్రి, ఆహారం నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం కేజీబీవి విద్యార్థులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్యాహ్న భోజనం చేసి వారితో ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు




## ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై కదిలిన యంత్రాంగం

### 17 మంది విద్యార్థులు అస్వస్థత
### చికిత్స పొందుతున్న 16 మంది
### ఘటనపై డిఎంహెచ్వో సమీక్ష
### హాస్టల్‌లో వైద్య శిబిరం ఏర్పాటు
### ప్రిన్సిపాల్ తీరుపై సర్వత్రా విమర్శలు...

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 10(నినాదం)**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని ఎంజేపీటీసీ బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో విద్యార్థులు భోజనం చేసిన అనంతరం కొద్ది సమయంలోనే పలువురు విద్యార్థులు వాంతులు, కడుపు నొప్పి వంటి లక్షణాలతో ఆదివారం అర్ధరాత్రి అస్వస్థతకు గురయ్యారు. వారికి అక్కడే ఉన్న సిబ్బంది టాబ్లెట్లను అందించారు. సోమవారం ఉదయం మరికొంత మంది విద్యార్థులు సైతం అస్వస్థతకు గురికావడంతో హాస్టల్ సిబ్బంది విద్యార్థులను మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మొత్తం 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు. వారిలో 16 మందిని మణుగూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఒక విద్యార్థికి ప్రాథమిక చికిత్స అందించగా పరిస్థితి మెరుగుపడడంతో తిరిగి హాస్టల్‌కు పంపించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉంచి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. విద్యార్థులు ప్రధానంగా వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. సమయానికి వైద్య చికిత్స అందించడంతో ప్రమాదం తప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మణుగూరు ఏరియా ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు తీసుకున్న ఆహారం, ఆరోగ్య సమస్యలు తలెత్తిన సమయం, ఎదురైన లక్షణాలు వంటి వివరాలను తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్యులకు అవసరమైన సూచనలు చేశారు. తదుపరి మణుగూరులోని ఎంజేపీటీసీ బీసీ హాస్టల్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. హాస్టల్‌లో ఆర్.బి.ఎస్.కె బృందాలు మరియు పి.హెచ్.సి మణుగూరు వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. హాస్టల్‌లో ఉన్న ఇతర విద్యార్థులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే గుర్తించి చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వహణపై కూడా అధికారులతో చర్చించిన జిల్లా వైద్యాధికారి, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హాస్టల్ స్టాఫ్ నర్స్‌కు విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే సమీప వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని, అవసరమైతే తక్షణ ప్రథమ చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆహార తయారీ, నిల్వ, పరిశుభ్రత అంశాల్లో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, వైద్య సిబ్బంది వారిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చికిత్స అందిస్తున్నారని వైద్య శాఖ అధికారులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**ప్రిన్సిపాల్ తీరుపై సర్వత్రా విమర్శలు..**

కాగా జిల్లాలో అందరినీ షాక్ గురిచేసిన ఫుడ్ పాయిజనింగ్ ఘటనలో బిసి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అనారోగ్యం బాగోలేదని సెలవు పెట్టి వెళ్లగా, పాఠశాలలో ఇంత పెద్ద ఘటన జరిగిన విషయం ఉన్నతాధికారులకు కనీస సమాచారం ఇవ్వకపోగా, విషయం తెలుసుకోని పై అధికారులు సెలవు రద్దు చేసి సమాచారం ఇచ్చినా సాయంత్రం 5గంటలకు చేరుకుని తాపీగా పాఠశాలలో ఉన్నారని, విద్యార్థులను కనీసం పరామర్శించలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు వాపోయారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
11 మార్చి 2026


## 99 రోజుల కార్యాచరణపై
# స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన

**సీఎస్ కె.రామకృష్ణారావు**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్**





**పెద్దపల్లి రూరల్,మార్చి 10(నినాదం):**
99 రోజుల కార్యాచరణ పై స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని సి.ఎస్.కే. రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం సీ.ఎస్.కె.రామ కృష్ణ రావు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్.కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ,మార్చి 6 నుంచి జూన్ 12 వరకు చేపట్టనున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ జిల్లా లలో బాగా జరుగుతుందని అన్నారు.మార్చి 12 న జిల్లా స్థాయిలో సర్పంచ్,మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీ.ఎస్. సూచించారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో వారి భాగస్వామ్యం కీలకం కానుందని, సీ.ఎస్ తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో 99 రోజుల కార్యాచరణ ఉద్దేశం అందరికి అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు.99 రోజుల కార్యాచరణ 10 థీమ్స్ తో జరుగుతుందని,వీటికి సంబంధించిన శాఖ అధికారులు వచ్చి జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయో,అందులో ప్రజా ప్రతినిధులు పోషించాల్సిన పాత్ర గురించి స్పష్టంగా సమాచారం అందించాలన్నారు. 99 రోజుల కార్యాచరణ లో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు సభ్యులు,పోషించాల్సిన పాత్ర గురించి స్పష్టంగా వివరిస్తూ తెలుగులో ట్రైనింగ్ మేటీరియల్ జిల్లాలకు పంపామని అన్నారు.నగరాభివృద్ధి క్రింద తెలంగాణ ప్రభుత్వం రూ,1400 కోట్లు, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద రూ, 2600 కోట్లు అర్బన్ లోకల్ బాడీస్ కు మౌలిక వసతుల కల్పన పనుల నిమిత్తం అందించిందని అన్నారు. పట్టణికరణ పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలు,కార్పొరేషన్లలో విలీనమైన గ్రామాల మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు అందించామని అన్నారు.అమృత్ 2.0 క్రింద గత సంవత్సరం మంచి పురోగతి సాధించినట్లు,ఈ పనులు త్వరగా పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.పారిశుధ్య నిర్వహణ ప్రణాళిక ప్రతి మున్సిపాలిటీ తయారు చేసుకోవాలని,సీ.ఎం.ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కార్పొరేటర్లకు గుర్తింపు కార్డులు అందించాలన్నారు.
ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని లాజిస్టిక్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమానికి మీడియా లో మంచి కవరేజి రావాలని,శిక్షణ కార్యక్రమం ఇంటారాక్టివ్ గా ఉండాలన్నారు.ప్రతి శాఖ నుంచి మంచి స్పీకర్లు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల గురించి స్పష్టంగా వివరించాలని సీ.ఎస్. పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు
# చెస్ బోర్డుల పంపిణీ

**విద్యార్థుల్లో మేధో వికాసం, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యం**



**కరీంనగర్, మార్చి 10(నినాదం )**
కరీంనగర్ అర్బన్, రూరల్, కొత్తపల్లి మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో చెస్ బోర్డులు పంపిణీ చేశారు. ఇంజనీర్ బి. వెంకటేశ్వరరావు సహకారంతో ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు చొప్పున మొత్తం 858 చెస్ బోర్డులను స్థానిక సుభాష్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు అందజేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చెస్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు కోదాటి సుధీర్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. చెస్ ఆట ద్వారా మేధో వికాసం, ఆత్మవిశ్వాసం, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని, మంచి భవిష్యత్తు నిర్మించుకునేందుకు ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు.యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, సమాజంలో విలువలు పెరగాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో పాటు వివిధ నైపుణ్యాలను అలవరుచుకోవాలని అన్నారు. కష్టపడి చదివి తమకు నచ్చిన రంగంలో ఎదగడానికి అనేక అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, యాదగిరి శేఖర్ రావు, చెస్ నెట్‌వర్క్ కార్యక్రమ నిర్వహణాధికారి కె. సురేష్, విద్యాసాగర్, కరీంనగర్ అర్బన్, రూరల్, కొత్తపల్లి మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రముఖ రచయిత అభ్యుదయ వాది రోశయ్యకు ఘన సన్మానం

**మధిర, మార్చి 10 (నినాదం):**
ప్రముఖ అభ్యుదయవాది, రచయిత మధిర పట్టణానికి చెందిన రామిశెట్టి రోశయ్యను సిపిఐ ,వికాస వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాలను పురస్కరించుకొని నూరేళ్ల అరుణకేతనం అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఈ సందర్భంగా అభ్యుదయ ప్రజా రచయితల నుండి రచనలను ఆహ్వానించగా రామిశెట్టి రోశయ్య కూడా నూరేళ్ల అరుణ కేతనం పుస్తకానికి ఒక కవితను పంపించారు. ఈ పుస్తక ఆవిష్కరణ ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకానికి రచనలను పంపిన ప్రతి ఒక్కరిని ఆ రోజు సన్మానించారు. ఆరోగ్యరీత్యా రామిశెట్టి రోశయ్య నూరేళ్ల అరుణ కేతనం ఆవిష్కరణ సభకు హాజరు కాలేకపోయారు. మంగళవారం సిపిఐ, వికాస సాహిత్య వేదిక బాధ్యులు రోశయ్య ఇంటి వద్ద సన్మానించి నూరేళ్ల అరుణ కేతనం పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, అరసం బాధ్యులు ఎన్. కాంతేశ్వర రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, బెజవాడ రవిబాబు, సిపిఐ నాయకులు ప్రకాశరావు, చెరుకూరి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును
# ఉపసంహరించుకోవాలి

**విద్యుత్ జేఏసీ నాయకుల అల్టిమేట్ లేకుంటే సమ్మెలోకి వెళతాం**






**ఖమ్మం, మార్చి 10(నినాదం ):**
ఖమ్మం లో నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఇంజనీర్ వర్కర్స్ యూనియన్ తరపున మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేసినారు . ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల మీద , భవిష్యత్తు మీద భారం పడే విధంగా విద్యుత్తును ప్రైవేటుపరం చేయడానికి ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు ఆమోదా నికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించినది అని , ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలనీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది . ఒక వినతిపత్రాన్ని మేనేజ్మెంట్కు కు అందజేసినది . ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు దేశ భవిష్యత్తు కు భారం , రైతులకు సామాన్య ప్రజలకు ఉద్యోగులకు నష్టం కలిగించే విద్యుత్ ను ప్రైవేటు వ్యక్తుల చేతులకు అప్పగించే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు , కార్మికులు , ఇంజనీర్లు అందరూ కలిసి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలియపరిచారు . దేశ భవిష్యత్తు రైతుల , సామాన్య ప్రజానీకాలపై ఆర్థిక ప్రభావితం చేసే పరిస్థితి అని సబ్సిడీలు పోయి ప్రజలపై భారాలు పడతాయని తద్వారా అన్ని రకాల దరల పెరిగి , ద్రవ్యాలు బలం ఏర్పడి దేశం సంక్షేమంలోకి వెళుతుందని.తెలియపరిచినారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ టి.శేషగిరిరావు , కో చైర్మన్ ఎం.సత్య నారాయణ రెడ్డి , కన్వీనర్ ఇంజనీర్స్ నాయకులు ఆనంద్ , డిప్లమా ఇంజనీర్స్ నాయకులు నాగమల్లేశ్వరరావు , ట్రేడియన్ నాయకులు కే నాగేశ్వరరావు , ముడిక శ్రీను , బీసీ సంఘ నాయకులు నాగేశ్వరరావు , ఓసీ సంఘ నాయకులు నరేష్ కుమార్ , శ్రీధర్ , ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు . అనంతరం ఒక వినతి పత్రాన్ని అందజేసినారు.



# మృతుడి కుటుంబానికి బీమా చెక్ అందజేత

**హుస్నాబాద్ (నినాదం మార్చ్ 10):**
హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో సంవత్సరం క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందిన పోలు బిక్షపతి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హుస్నాబాద్ బ్రాంచ్ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులకు తోటపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ బంక లక్ష్మి బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేందర్ BC ఎల్లయ్య CFL సభ్యులు సాయికుమార్ అనిల్ అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**రూ.3 కోట్లు 50 లక్షలతో అదనపు నియంత్రికల ఏర్పాటు**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 10 (నినాదం)**
వేసవిలో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలను తగ్గించేందుకు వనపర్తి జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కొత్త నియంత్రికలను ప్రారంభించారు. మూడు కోట్ల 50 లక్షలతో వనపర్తి జిల్లా వ్యాప్తంగా 250 నియంత్రికలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఇందులో 13 నియంత్రికలను వనపర్తి పట్టణంలోనే ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడం వలన ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని, అందుకు అనుగుణంగానే ఈ నియంత్రికల ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ తిరుపతిరావు, డిఈ శ్రీనివాస్, ఏడి శ్రీనివాస్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులు
# తమ హక్కులను సాధించుకోవాలి

**మిలియన్ మార్చ యాది సందర్భంగా చలో గన్ పార్క్ హైదరాబాద్ విజయవంతం**



**ఖమ్మం, మార్చి 10(నినాదం ):**
ఆంధ్ర పాలకులను గడగడ వనికించిన మిలియన్ మార్చ్ దినం యాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో 33 జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమకారులు చలో హైదరాబాద్ లో భాగంగా గన్ పార్క్ దగ్గరకు బయలుదేరి వెళ్లారు . అక్కడ తెలంగాణ ఉద్యమకారులు అందరూ మరొకసారి సమావేశం అయ్యి అమరవీరులకు నివాళులర్పించారు . తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఏర్పాటు లో ఉద్యమకారులు అందరూ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నభూతో న భవిష్యత్తు అనే దిశలో ప్రాణాలకు తెగించి, లాఠీ దెబ్బలు తిని ,జైలు పాలై సర్వం కోల్పోయారు . వివిధ రాజకీయ పార్టీలు , సంఘాలు తెలంగాణ నే ఏజెండాగా పనిచేస్తూ మద్దతు తెలుపుతూ సహకరించారు . ఆనాడు ఉద్యమంలో ఉమ్మడి జిల్లాల నుండి దాదాపు మిలియన్ ప్రజలు హాజరవడం అత్యంత ప్రధానమైనది . చరిత్రలో మిలియన్ మార్చ్ , సాగరహారం ఈ రెండు సంఘటనలు మహోన్నతమైనవి అని గుర్తు తెచ్చుకోవడం జరిగింది . మార్చి 15న జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిపుణు లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి ప్రశంసా పత్రాలు అందించి 6 గ్యారంటీల స్కీం లో ఉన్న ఆరో గ్యారంటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయిన 250 గజాల ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , 25,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అలా జరగని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా , ఏ సంఘాలో ఉన్న అందరూ ఒక గూటి కిందకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు . రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సరే తమ హక్కులను సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు . డా.కే.వి. కృష్ణారావు రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్రం , పసుపులేటి నాసరయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , బి.వి. గ్లోరి , అమీన్ పాషా,గాలి రాము గౌడ్ , ఇనుప శ్రీను , ఉటుకురి అంకాలు , సైదులు , వెంకట్ , లంజపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.





# 5వ డివిజన్‌లో పరిశుభ్రతే లక్ష్యం

**కార్పొరేటర్ నూకల సరిత రంగారావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం**

**కాంట్రాక్టర్స్ కాలనీ, హమాలీ కాలనీల్లో డ్రైనేజీ పూడికతీత**

**పిచ్చి మొక్కల తొలగింపుతో కాలనీల్లో శుభ్రతకు శ్రీకారం**

**కొత్తగూడెం, మార్చి 10(నినాదం)**
కొత్తగూడెం నగర పాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్‌లో పరిశుభ్రతను మెరుగుపరచడం లక్ష్యంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం డివిజన్ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని కార్పొరేటర్ నూకల సరిత రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. డివిజన్ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్టర్స్ కాలనీ మరియు హమాలీ కాలనీల్లోని డ్రైనేజీ కాలువల పూడికతీత పనులు ప్రారంభించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి తొలగించి మురుగు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే కాలనీల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పనులు కూడా చేపట్టారు. ఈ చర్యలతో కాలనీల్లో దోమలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పనులను వార్డ్ ఆఫీసర్ జి. దామోదర్ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని సహకరిస్తున్నారు. డివిజన్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూకల సరిత రంగారావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి కాలనీలో డ్రైనేజీ కాలువలు శుభ్రపరిచే పనులు చేపట్టి, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డివిజన్ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఆమె కోరారు."మన డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుందాం – పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యం" అని కార్పొరేటర్ నూకల సరిత రంగారావు పిలుపునిచ్చారు.

# చర్లపల్లి–కామాఖ్య మధ్య కొత్త అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

**నల్లగొండ ప్రతినిధి మార్చి 10 (నినాదం)**
తెలంగాణ రాష్ట్రంలోని చర్లపల్లి మరియు అసోం రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కామాఖ్య మధ్య స్లీపర్ మరియు జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో కొత్త అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు 13 మార్చి 2026 నుండి కామాఖ్య నుండి ప్రారంభం కానుంది.ఈ కొత్త రైలు సేవ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అసోం రాష్ట్రంతో అనుసంధానిస్తుంది. అసోం రాష్ట్రం ఉత్తర–తూర్పు భారతదేశంలోని ఏడు సోదరి రాష్ట్రాలకు ప్రవేశ ద్వారంగా భావించబడుతుంది. ఈ రైలు ప్రారంభం వల్ల ముఖ్యంగా ఉత్తర–తూర్పు భారతదేశానికి ప్రయాణించే దీర్ఘదూర ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన ప్రయాణ సౌకర్యం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ప్రయాణించే సమయంలో ఈ రైలు రెండు దిశల్లోనూ క్రింది స్టేషన్లలో ఆగుతుంది: శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు నల్గొండ. ఆగుతుంది

## సావిత్రిబాయి పూలే
# సేవలు గణనీయం

**నల్లగొండ ప్రతినిధి మార్చి 10( నినాదం ):**
సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జయంతి అధికారికంగా నిర్వహించడం జరిగింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం సబ్ కోట ఇవ్వాలని నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేస్తా ఉన్నాం మహిళలకు విద్య పూర్తిగాని షేధించిన రోజుల్లోనే తన భర్త అయినటువంటి జ్యోతిరావు పూలే వద్ద విద్యాబుద్ధులు నేర్చుకుని 52 పాఠశాలలు నెలకొల్పి మహిళలను విద్యాబుద్ధులు నేర్పించి చైతన్యం చేసిన గొప్ప నాయకురాలు సావిత్రిబాయి పూలే ఆమె విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టి 29 రాష్ట్రాల్లో అసెంబ్లీలో విగ్రహాన్ని పెట్టి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేస్తా ఉన్నాను ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పుట్ట వెంకన్నగౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ సూర మొత్యాలు జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ వీరమల్లు భాస్కర్ గౌడ్ అంజిబాబు నరసింహ సత్యనారాయణ గొల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలి

**వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం**





**భీమదేవరపల్లి, మార్చి 10 (నినాదం):**
మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని వంగర ఎస్ఐ దివ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి నివేదన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ పాఠశాల మరియు వంగర పీవీఆర్ఆర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీజీఎన్ఏబీ సహకారంతో పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దివ్య మాట్లాడుతూ యువతలో చాలామంది మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అందులో భాగంగా టీజీఎన్ఏబీ, ఈగల్ టీమ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రగ్స్ కంట్రోల్ బృందాలను ఏర్పాటు చేసి గంజాయి తదితర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మెడికల్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
11 మార్చి 2026

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో

# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





**గద్వాల బ్యూరో మార్చి10 ( నినాదం)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయంగా నిర్వహించేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 12వ తేదీన స్థానిక సంస్థల, ఇతర ప్రజాప్రతినిధులతో నిర్వహించు శిక్షణ కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగేందుకు 99 రోజుల ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 12వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, దాని ప్రకారం జూన్ 12వ తేదీ వరకు ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉండాలని సిఎస్ పిలుపునిచ్చారు.

గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈనెల 12న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఉదయం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పది థీమ్ లను వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తెలియజేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్న వారి సంఖ్య, ఇతర వివరాలన్నీ క్రోడీకరించడం జరుగుతుందన్నారు. ఆయా అంశాలను సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా పనిచేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈనెల 12న ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా తరగతులను విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని ఆయా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేసినందున దాని ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ (రెవిన్యూ), నర్సింగరావు (స్థానిక సంస్థలు), అదనపు ఎస్పి శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు తెలుసుకుందాం...

# సాధనకు కృషి చేద్దాం

## పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

### షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు





**జమ్మికుంట, మార్చి 10 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటీ సాధనకు కృషి చేస్తానని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం 6 ,7, 23 వార్డులలో మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తో పాటు కమిషనర్ ఆయాజ్ సందర్శించి పలు సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. మూడు వార్డులలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యతో పాటు సిసి రోడ్ల నిర్మాణం ప్రజలకు కావలసిన సౌకర్యాలను గురించి ఇంటింటికి తిరుగుతూ ప్రజల అభిప్రాయాలను సేకరించి పూర్తి నివేదికను తయారు చేశారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల షిరిడి సాయిబాబా దేవాలయంలో చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకొని ప్రతి వార్డ్ కౌన్సిలర్ సహకారాలతో ఆ వార్డుకు కావలసిన నిధుల గురించి సమీక్షా సమావేశంలో చర్చించడంతోపాటు పూర్తి నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధుల మంజూరికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాజకీయాలకు అతీతంగా పట్టణ సుందరీ కరణతో పాటు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని పట్టణంలోని వ్యాపారులను ప్రజలను కోరారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తో పాటు వైస్ చైర్మన్ జావేద్, లను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు.




## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించిన నిర్వాహకులు

**జమ్మికుంట, మార్చి 10 (నినాదం)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లంత కుంట మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట ప్రైమరీ స్కూల్ జడ్పీ హైస్కూల్ లో నీ మహిళ ఉపాధ్యాయులు ఇల్లంద కుంట హై స్కూల్ ఉపాధ్యాయురాలు తస్నీన్ నజ్నీన్ అన్నపూర్ణ ఉమాదేవి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు వరలక్ష్మి మరియు సీ ఆర్ పి వనిత ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ తిరుమల ల ను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు కండెం వేణు మాట్లాడుతూ, సమాజంలో మహిళల పాత్ర కీలకమని అన్ని రంగాలలో మహిళలు మగవారితో సమానంగా రాణించడం శుభ సూచకమని భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇల్లందకుంట మండలం అధ్యక్షులు కండెం వేణు సెక్రెటరీ చిదురాల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నూక సరిత సెక్రెటరీ గుండా రజనీ ట్రెజరర్ గోలి శకుంతల రీజినల్ సెక్రెటరీ గుండా కేదారి వాసవి క్లబ్ మరియువాసవి వనిత క్లబ్ కండెం రేఖ వాసవి క్లబ్ సభ్యులు పూర్వ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ చందుపట్ల సంపత్ మరియు వాసవి క్లబ్ సభ్యులు క్లాస్ టీచర్లు పిల్లలు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కౌన్సిలర్లు

**జమ్మికుంట, మార్చి 10 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు లో గల అంగన్వాడి కేంద్రాన్ని కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్ (బీజెపి) ఒగ్గు రమేష్ (కాంగ్రెస్) లు సందర్శించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు పౌష్టిక ఆహారం చిన్న పిల్లలకు బాలామృతం అందించారు. అనంతరం చిన్నపిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి బట్టల పంపిణీ చేశారు. అలాగే చిన్నపిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి వారికి ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వారి ఎదుగుదలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడీ కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వినయ్ శ్రీ మల్లిక సూపర్వైజర్ పద్మ కె.వి.కె ప్రశాంతి ఆర్పీలు మంజుల సంధ్య ఆశ వర్కర్లు స్వప్న సరిత తో పాటు గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## మధిర కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం

**మధిర, మార్చి 10 (నినాదం):**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి మంగళవారం జరుగుతున్న అన్నసంతర్పణ కార్యక్రమానికి మంగళవారం అన్నదాతలు భగవంతుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, పిచ్చ శ్రీనివాసరావు, చలవాది చిన్న కృష్ణమూర్తి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**గుండాల, మార్చి 10 (నినాదం):**

వ్యవసాయ బోర్లకు 24 గంటలు త్రిపేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని గుండాల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం నాయకులు.విద్యుత్ కోతలను నిలుపువేయాలి లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గుండాల మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్, సిపిఐ ఎంఎల్ (న్యూడేమాక్రసి) ఏఎస్పి, సిపిఎం, టిఆర్ఎస్, మాస్ లైన్ ప్రజాపంథ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో, బాటన్న స్తూపం నుంచి బయలుదేరి గుండాల సెంటర్ మీదుగా తాహసిల్దార్ కార్యాలయం చేరుకొని తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేసి అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర సభ అధ్యక్షత నిర్వహించగా.గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ, గుండాల మండలంలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్న వ్యవసాయ బోర్లకు త్రీపేస్ కరెంట్ 24 గంటలు ప్రభుత్వం అందజేస్తున్నారు కానీ, సమయంలో సరైన విద్యుత్ అందక లో వోల్టేజ్ సమస్య వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు, విద్యుత్ మోటర్లు,నివాస గృహాల్లో ఫ్యాన్లు, కూలర్లు, కాలిపోతున్నాయి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కావున ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ప్రజాపంథ మండల అధ్యక్షులు మంగయ్య, ముత్తాపురం సర్పంచ్ కల్తీ రాధా,మామ కన్ను సర్పంచ్ కల్తి రజిత, సిపిఎం మండల కార్యదర్శి తోలేం గోపి, రేపాకు శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్,ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూణెం రమణబాబు, సుధాకర్,రాజేష్,రామనాథం, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### 99వ పట్టణ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా

# 48వ డివిజన్‌లో పారిశుధ్య పనులు

## పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు

**ఖమ్మం, మార్చి 10(నినాదం ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99వ పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం 48 వ డివిజన్ ప్రాంతంలో కార్పొరేషన్ సిబ్బంది పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలకు నాంది పలికారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అధిక పారిశుద్ధ్య సిబ్బంది మరియు పారిశుద్ధ్య వాహనాలు జెసిబి, డోజర్, రోడ్లను శుభ్రపరిచే వాహనాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ప్రత్యేక పర్యవేక్షణతో కార్యక్రమం విజయవంతం చేసే దిశగా ముందడుగు వేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవింద రామారావు మాట్లాడుతూ ప్రతి కుటుంబ ఆరోగ్యపరంగా పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇస్తారని ఎటువంటి రోగాల బారిన పడకుండా తమ నివాసిత ప్రాంతాల చుట్టూ ఉన్న చెత్తా,చెదారాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందిచే పరిశుభ్రంగా ఉండే విధంగా తగు ప్రణాళిక రూపొందించుకుంటారని కానీ పూర్తిస్థాయిలో సిబ్బంది లేక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని. ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంతో




కాకుండా వారంలో ప్రతి ఒక్క రోజు ఇటువంటి ప్రణాళిక నిర్వహించి పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యుడు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా,ప్రభాకర్,రమణ, నరసింహ రావు, నాగేశ్వరరావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, రబ్బర్లు పంపిణీ

## దాతృత్వాన్ని చాటుకున్న దాత పుల్లకండం చంద్రశేఖర్







**మధిర, మార్చి 10 (నినాదం):**

గత పది సంవత్సరాల వలె ఈ సంవత్సరం కూడా మధ్యలో గల నాలుగు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 198 మందికి 20వేల రూపాయల విలువ గల సామాగ్రి (పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, స్కేల్స్) మరియు వీటితో పాటుగా ఫైవ్ స్టార్ చాక్లెట్స్ ను వ్యాపారవేత్త పొల్లకండం చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అభినందనలు తెలిపి, పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలని, భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్-సిడిపిఓ కృష్ణ శ్రీ పాల్గొని విద్యార్థులకు పరీక్షల కాలంలో పాటించవలసిన ఆరోగ్య సంబంధ మెళుకువలు గురించి తెలిపి వారికి అభినందనలు తెలియజేశారు. అలాగే మధిర పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు, కార్యదర్శి బాబ్లా, ఉపాధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, ఎడవల్లి నాగభూషణం పాల్గొని పరీక్షలు రాసే సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. తదుపరి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దాత యొక్క దాతృత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు

**గద్వాల ప్రతినిధి మార్చి 10 (నినాదం)**



జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి పురపాలక కేంద్రంలోని పైపాడు లో ఎద్దులు, ఆవులు, గేదెలు, దూడలు కు పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు పశువైద్యాధికారి స్వరూప రాణి టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త సారంద మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందే జాగ్రత్త తీసుకొని టీకాలు వేయించాలని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని పాడి పశువుల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 15 మందికి రైతులకు చెందిన 33 గేదెలు, దూడలు, ఆవులు, 72 గేదెలు,దున్నపోతులకు టీకాలు వేయడం జరిగింది అనంతరం పాడి పశువుల రైతులకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు పావని భర్త గోపాల్, వీ. ఎల్. వో వర ప్రసాద్, ఎల్. ఎస్. ఏ లతీఫ్, వెటర్నరీ సిబ్బంది రవి, వెంకటమ్మ, కృష్ణ, గోపాల మిత్ర లక్ష్మన్న గ్రామస్తులు పాల్గొన్నారు.



# బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

## 57 ఆటోలు స్వాధీనం

### పత్రాలు లేని వాహనాలపై చర్యలు డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన

**కరీంనగర్, మార్చి 10(నినాదం)**

నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి స్వామి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక బస్టాండ్ ఇన్ గేట్ వద్ద వాహనాలను పరిశీలించారు.ఈ తనిఖీల్లో ప్రధానంగా ఆటోలను పరిశీలించిన పోలీసులు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, టాప్ నంబర్లు ప్రదర్శించకపోవడం, వాహన ధ్రువపత్రాలు (ఆర్‌సీ, బీమా) లేకపోవడం, నెంబర్ ప్లేట్లు సరిగా లేకపోవడం వంటి కారణాలతో 57 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.సంబంధిత వాహన యజమానులు, డ్రైవర్లపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించి ప్రయాణికుల భద్రత కోసం అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో రిజర్వు ఇన్‌స్పెక్టర్ కుమార స్వామి, ఉప నిరీక్షకుడు ప్రమోద్ రెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

# 99 రోజుల కార్యాచరణ

## మధిర మున్సిపల్ చైర్ పర్సన్ పర్యవేక్షణ

**మధిర, మార్చి 10 (నినాదం):**









తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 12వ మరియు 22వ వార్డులో చైర్పర్సన్ సామినేని సుజాత మరియు వైస్ చైర్మన్ కోన ధనికుమార్ ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరిగింది. కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి ఆధ్వర్యంలో 12వ వార్డు నందు శానిటేషన్ పనులు మరియు కౌన్సిలర్ ధారా నాగార్జున ఆధ్వర్యంలో 22వ వార్డులోని హెల్త్ సబ్ సెంటర్ ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శివకృష్ణ, మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
11 మార్చి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కేజీబీవీ సిబ్బందికి న్యాయం చేయాలి

**వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**కేంద్ర ప్రభుత్వానికి వినతి**



**నల్లబెల్లి, మార్చి 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలు కళాశాలల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి తగిన వేతనాలు, అలవెన్సులు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ నుండి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలకు విజ్ఞాపన పత్రాలు పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాలు, కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో ఆర్థిక,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని వారి జీతభత్యాలు, అలవెన్సులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సెక్టార్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం విద్యా నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ నివేదిక ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ అమలు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు అమలులో ఉన్న విధంగా టి.ఎ., డి.ఎ. ఇతర అలవెన్సులు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రెసిడెన్షియల్ విద్యార్థులకు వంద శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ తక్కువ వేతనాలతో దుర్భర ఆర్థిక పరిస్థితులు,ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. రెడ్డి రాజాలు, ఎస్‌పిఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రతకు ప్రాధాన్యం

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

**రంగాపురంలో అవగాహనలో డీఎస్పీ పిలుపు**





**నల్లబెల్లి, మార్చి 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో బాలల భద్రత, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ పి. బిక్షపతి రావు హాజరై విద్యార్థులు, యువత గ్రామ ప్రజలకు బాలల భద్రత ప్రాముఖ్యతతో పాటు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ బిక్షపతి రావు మాట్లాడుతూ సమాజంలో చిన్నపిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి ప్రవర్తన, స్నేహితుల వలయం, చదువుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాలల పరిసరాల్లో గ్రామాల్లో పిల్లల భద్రతకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. ఇటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. యువత మంచి మార్గంలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో పోలీసులు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువత అందరూ కలిసి, పనిచేయాలనిపిలుపునిచ్చారు.గ్రామాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మంచి విలువలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, డాక్టర్ పి. ఆచార్య, రెవెన్యూ ఆర్ఐ సంపత్, పంచాయతీ కార్యదర్శి (జీపీఓ) శ్యామ్, ఉప సర్పంచ్ రామ్మూర్తి, గ్రామ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామ పెద్దలు అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో బిఆర్ఎస్ నాయకుడు మృతి



**నల్లబెల్లి, మార్చి 10 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పాతరబోయిన మనోహర్ స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామ ప్రజలతో సన్నిహితంగా ఉండే మనోహర్ స్వామి అకాల మరణం స్థానికులను కలచివేసింది. మృతుడి మరణవార్త తెలిసిన వెంటనే గ్రామస్థులు, పార్టీ నాయకులు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంగళవారం నాడు బిఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి దస్తగిరిపల్లి గ్రామానికి చేరుకుని మృతుడి భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనోహర్ స్వామి పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఏ సిఎస్, చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషబోయిన రాజు, గ్రామ సర్పంచ్ పులి రమేష్, నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు శ్రీధర్, మాజీ సర్పంచ్ పెండ్యాల సుధాకర్, అల్లే రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై మృతుడికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# డ్రైనేజీలపై దుకాణాల దందా..!

**చూస్తూ ఊరుకుంటున్న గ్రామపంచాయతీ**

**ఆర్ అండ్ బి అధికారులు..!**

**గతంలో హెచ్చరించిన గ్రామపంచాయతీ**

**కార్యదర్శి శ్రీనివాస్ ఎక్కడ..!**

**పలుమార్లు పత్రికలలో వార్తలు**

**వచ్చినా చర్యలు శూన్యం..!**

**కలెక్టర్ జోక్యం కోరుతున్న ప్రజలు..!**






**పాలేరు, మార్చి 10( నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రంలో డ్రైనేజీలపై దుకాణ యజమానులు ఆక్రమంగా షాపులు ఏర్పాటు చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నప్పటికీ సంబంధిత గ్రామపంచాయతీ ఆర్ అండ్ బి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. పాదచారులు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా డ్రైనేజీలపై తాత్కాలిక నిర్మాణాలు చేసి వ్యాపారం చేస్తున్న అధికారులు. గతంలో 16.2.206. గ్రామపంచాయతీ శ్రీనివాస్ స్థానిక వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలిగేలా దుకాణాలు వీధి వ్యాపారులకు అవకాశం ఇవ్వొద్దన్నారు. సైడ్ డ్రైనేజీ దాటి దుకాణాలను ఏర్పాటు చేస్తే జరిమానా విధిస్తామని, నేలకొండపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ హెచ్చరించారు. ఆయన అప్పటికి వ్యాపారస్తులకు అతని మాటకి విలువ లేక పోగా దుకాణదారులు మరి పెచ్చు మీరి పోతున్నారు. డ్రైనేజీలపై ఏర్పాటు చేసిన ఈ ఆక్రమణల కారణంగా, నీటి ప్రవాహం అడ్డంకులకు గురై వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపైకి వచ్చే పరిస్థితి,ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రహదారుల వెంట నడిచే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని చెబుతున్నారు.

ఈ విషయంపై పలుమార్లు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ ఆర్ అండ్ బి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆక్రమణలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని డ్రైనేజీలపై ఉన్న ఆక్రమ దుకాణాల వెంటనే తొలగించి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రాముఖ్యతపై అవగాహన






**పాలేరు మార్చి 10( నినాదం):** గౌతమ్ స్కూల్‌లో విద్యార్థుల విద్యను మరింత ఆధునికంగా మరియు ప్రభావవంతంగా చేయడానికి డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభించడం జరుగుతుంది. అని ఈ కొత్త విధానం ద్వారా విద్యార్థులు స్మార్ట్ బోర్డులు, డిజిటల్ కంటెంట్ మరియు విజువల్ లెర్నింగ్ ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది. అని ఈ నేపథ్యంలో స్కూల్ మేనేజ్ మెంట్ తల్లిదండ్రులకు డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రయోజనాలను వివరించడానికి లీడ్ ఆర్గనైజేషన్ తో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఎలా పనిచేస్తాయి, విద్యార్థుల అభ్యాసంలో అవి ఎలా సహాయపడతాయి అనే విషయాలను వివరించారు. అలాగే తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. స్కూల్ అభివృద్ధి కోసం తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఇలాంటి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ స్కూల్ యాజమాన్యం కనపర్తి కోటేశ్వర రావు, నాగేశ్వర రావు, చక్రధర్ మరియు లీడ్ ఆర్గనైజేషన్ రీజినల్ మేనేజర్ సయ్యద్ జానిమియా,ఏరియా మేనేజర్ ఇలియాస్ లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల గ్రంథాలయం ప్రారంభం

- **కార్టూనిస్ట్ పి.శంకర్ పుస్తకాలు అందజేత..!**



**పాలేరు మార్చి 10( నినాదం):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ను మంగళవారం ప్రారంభించారు. నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి 1989 నాటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సేకరించిన రూ.1.70 లక్షలతో భక్తరామదాసు స్మారక గ్రంథాలయం ను ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయంలో మొత్తం 2500 పుస్తకాలను సిద్ధంగా ఉంచారు. రిటైర్డ్ అసిస్టెంట్ కలెక్టర్ గండికోట భాస్కర్, పూర్వ విద్యార్థులు కలిసి అట్టహసంగా ప్రారంభించారు. కార్టూనిస్ట్ పి.శంకర్ సతీమణి జీ.మంగ స్థానిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కావటంతో ఆయన పెద్ద మొత్తంలో పుస్తకాలను అందించారు. ఈ మేరకు ఆయన సతీమణి,చేతుల మీదుగా నిర్వహకులకు అందించారు. జాతీయ నాయకులు,చిత్రాలను తను గీసిన చిత్ర పటాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడారు.పూర్వ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయం ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. వీరి స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు కూడ సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, సర్పంచ్ వెంకటలక్ష్మి, వార్డు సభ్యుడు వంగవీటి పవన్, పూర్వ విద్యార్థులు రేలా నరసింహారెడ్డి, పుల్లారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమం







**అశ్వాపురం, మార్చి 10 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లిప్రజా పాలన -- ప్రగతి సంక్షేమంలి కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అటవీ క్షేత్ర అధికారి ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరచడంతో పాటు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని, మానవాళి మనుగడకు పచ్చదనం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించడంలో బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్ల పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద శుభ్రత కార్యక్రమం చేపట్టి, నాటిన మొక్కలను కాపాడాలని ప్రజలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం రేంజ్‌కు చెందిన అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో సాధారణ గ్రామసభ

- **సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ అధ్యక్షతన సమావేశం**




**మల్హర్, మార్చి 10 (నినాదం):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక.99 రోజుల ప్రణాళిక నందు.. చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో.. సాధారణ గ్రామసభ సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ శాఖల ఉద్యోగస్తులందరూ పాల్గొని వారి యొక్క శాఖల ద్వారా నూతన పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామ పరిధిలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం అందాలని సర్పంచ్ శ్రీ గడ్డం క్రాంతి ఈ రణదేవ్, సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది,. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జన. రాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ఇంటి పరిసరాలు, క్లీన్ గా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఉపసర్పంచ్ పి,రామయ్య , వార్డు సభ్యులు పి అవినాష్, పి సరిత, జె లక్ష్మయ్య, పి సదయ్య..పి అఖిల, పి రాజేశ్వరి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు. పులిగంటి రాజయ్య,గ్రామ పెద్దలు, మొగిలి, పి.రాజయ్య, యూత్ లీడర్లు, సాయిరాం, గ్రామంలోని ప్రజలు మహిళా సంఘాలు భారీ సంఖ్యలో గ్రామసభ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మహిళా దినోత్సవం సందర్భంగా

## మహిళా నాయకులు, ఉపాధ్యాయులకు సత్కారం



**చేవెళ్ళ మర్చి 11(నినాదం ):** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండలంలోని గుండాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్ ఎం. కళ్యాణి యాదగిరి, గుండాల గ్రామ ప్రథమ పౌరుడి సతీమణి మాలతి రెడ్డి, వార్డ్ సభ్యురాలు ఈశ్వరి భాయి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, శివలీల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రెబేకా, జడ్పీహెచ్ఎస్ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు మరి. శివానందం, జి. శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ ఓ. యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ సాయి చైతన్య పాల్గొన్నారు. అలాగే సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, మహిళా విద్య కోసం చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించి, చదువు జీవితంలో ఎంతో ముఖ్యమని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని నాయకులు, ఉపాధ్యాయులు సూచించారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.5,000 బహుమతి అందజేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి ప్రకటించారు.

## గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని

## మారిశెట్టి విజయదుర్గ డిమాండ్ !!




**పాలేరు మార్చి 10( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహిళా సమాఖ్య నాయకులు మారిశెట్టి విజయదుర్గ ఆధ్వర్యంలో మహిళలు రోడ్డు పై కట్టెల పోయి పై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మోడీ డౌన్ డౌన్, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నసించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి విజయదుర్గ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ బండ పై ఐదువందలు రూపాయలు సబ్సిడీ ఇస్తామని మొండి చేయి చూపింది అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు బడుగు మాధవరావు, గుడిమెట్ల శ్రీనివాసరావు, ఎచ్చెర్ల గౌరి శంకర్,మహిళా నాయకులు బడుగు రాజేశ్వరి,ఈడేబోయిన వెంకటరమణ, ఊటుకూరి విజయ, కట్టేకోల ఉషా, మందాటి సింధు, భూక్యా భారతి, ఎచ్చెర్ల శారధ, దొడ్డా వెంకన్న, అంబటి సుప్రియ, గుగులోతు రోజా, ముత్తవరపు రమాదేవి తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

## జర్నలిస్టులపై దాడి అమానుషం..

**టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ సంఘీభావం..**

**టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల అధ్యక్షుడు రాజు ఆగ్రహం**



**చేవెళ్ల, మార్చి 11 (నినాదం):** షాబాద్ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు శివగళ్ల శేఖర్, నాగర్‌గూడ నరేందర్‌లపై జరిగిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు చేగూరి రాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులపై భౌతిక దాడికి పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టులు తలుచుకుని పెన్ డౌన్ చేస్తే ప్రభుత్వ యంత్రాంగం స్తంభించిపోతుందని, పాలకులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండే వ్యవస్థకు విఘాతం కలిగించడం ఎవరికీ మంచిది కాదని హెచ్చరించారు. దాడికి గురైన జర్నలిస్టులకు సంఘం అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాడుతామని రాజు స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 11
మార్చి 2026

### అదుపుతప్పి
## కార్మికులపైకి దూసుకొచ్చిన కారు
### - తీవ్ర గాయాల పాలై..చికిత్స పొందుతున్న కార్మికులు



**జవహర్ నగర్, మార్చి 10 (నినాదం):** జవహర్ నగర్ లో దుర్ఘటన చోటుచేసుకుంది. మున్సిపల్ కార్మికులు రోడ్డును శుభ్రం చేస్తుండగా అంబేద్కర్ నగర్ నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన కారు చెట్టును ఢీకొని పక్కనే ఉన్న కార్మికుల పైకి దూసుకెళ్లింది .ఈ ఘటనలో ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి మిలీనియం స్కూల్ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం మున్సిపల్ కార్మికులు మంగళవారం ఉదయం శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు దూసుకొచ్చిన కారు చెట్టును ఢీకొని పక్కనే ఉన్న కామాటీలైన గిరిబోయిన రవి, ప్రదీప్ లపైకి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు సమీపంలోని ఓ ప్రైవేటు దావకానకు తరలించారు. గిరిబోయిన రవికి ప్రక్క ఎముకలు విరిగాయని ప్రదీప్ తలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదర్శనీయం
### పెళ్లి రోజు నిరుపేదలకు అన్నదానం
### -అండగా నిలిచిన, స్వితిన్ రాజ్, విజ్ఞ విహాన్




**గోదావరిఖని మార్చి 10 (నినాదం):**
నేటి యాంత్రిక జీవనంలో పండగలు, వేడుకలను కేవలం ఆడంబరాలకే పరిమితం చేయకుండా, తోటివారికి సాయం చేయడంలోనే అసలైన ఆనందం ఉందని నిరూపించారు కొందరు యువకులు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం జనగామ గ్రామానికి చెందిన ఈదునూరి సదానందం – అంజలి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారి బామ్మరదులు వినూత్నంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.సదానందం – అంజలి పెళ్లి రోజును పురస్కరించుకుని, వారి బామ్మరదులైన స్వితిన్ రాజ్, విజ్ఞ విహాన్ లు కలిసి నిరుపేదలకు అండగా నిలిచారు. ఆడంబరాలకు వెచ్చించే ఖర్చును తగ్గించి, ఆకలితో ఉన్న నిరుపేదల ఆకలి తీర్చాలని వారు నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వయంగా అన్నదాన ప్యాకెట్లను తయారు చేయించి, నిరుపేదలకు పంపిణీ చేశారు. పుట్టినరోజులు, పెళ్లి రోజులు అంటే కేవలం విందు వినోదాలే కాకుండా, ఇలాంటి సామాజిక బాధ్యతాయుతమైన పనులు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ వయసులోనే సామాజిక స్పృహతో మెలిగి, తమ బావ–అక్కల పెళ్లి రోజును పదిమందికి ఉపయోగపడేలా నిర్వహించిన స్వితిన్ రాజ్, విజ్ఞ విహాన్ లను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొని దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 10(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం మహిళా విద్యకు మార్గదర్శకురాలు, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలోని మాలీ సంఘం భవన్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలీ కులస్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్‌రావు, మాజీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ నికోడే గంగారం, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదే శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు సెండే నాందేవ్, మండల ప్రధాన కార్యదర్శి మోర్లె రాము, బాపురావు, లెండుగురే శంకర్, ఆదే బాపురావు, ఆదే నారాయణ, నికోడే రమేష్, ఆదే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది పుష్కరాలపై అధికారులతో సమీక్ష




**నిర్మల్ ప్రతినిధి, మార్చి 10.(నినాదం):**
రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి పటిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వివరించారు. వివిధ శాఖల అధికారులతో వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనుల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారి ఒత్తిళ్లతో ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**మంచిర్యాల, మార్చి 10(నినాదం):**



ఉన్నతాధికారి ఒత్తిళ్లు తట్టుకోలేక ఓ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ సంఘటన జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖలో అటెండర్ గా బొల్లి శ్రీనివాస్ పనిచేస్తున్నాడు. జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ నిరంతరం విధి నిర్వహణలో ఒత్తిళ్లకు గురిచేసింది. మానసిక ఒత్తిడి తట్టుకోలేక కార్యాలయం మంగళవారం ప్రాంగణంలో క్రిమిసంహారక మందుతాగి ఆత్మహ త్యాయత్నం చేసుకున్నాడు. సహచరులు వెంటనే స్పందించి అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాధితుడి భార్య కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శీర్షా సర్పంచ్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 10(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం శీర్షా గ్రామ సర్పంచ్ గాండ్ల మల్లేష్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సర్పంచ్ మల్లేష్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. సర్పంచ్ మల్లేష్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. ఆయన వెంట పలువురు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# హుజురాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

-హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గా ఉప్పల్ బిడ్డ

-వరుసగా రెండు పర్యాయాలు కమలాపూర్ మండల కన్న బిడ్డలే చైర్మన్ లు

-అట్టహాసంగా మున్సిపల్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం

ప్రణవ్ ను, సుహాసిని అభినందించిన పొన్నం

హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు




**కమలాపూర్ మార్చి 10 (నినాదం) :** హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి కమలాపూర్ మండల ఆడ బిడ్డకు దక్కడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. హుజురాబాద్ ప్రాంత ప్రజల మనో భావాలకు అనుగుణంగా ఈ ప్రాంత అభివృ ద్ధికి తామంతా కట్టుబడి ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం రోజున హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొన్నం, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, హు జూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇంచార్జి వొడిత ల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వ హించారు.మార్గ మధ్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాజే శ్వర్ రావు,జగ్ జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవర ణలో ఏర్పా టు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం వారు మాట్లా డుతూ కొన్నేళ్ళ నుండి హుజురా బాద్ ప్రాంతంతో మంచి సంబం ధాలు కలిగిన పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతా నికి పెద్దన్న పాత్ర పోషిం చాలని ఎంపీగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,అటు హుస్నాబాద్ ఇటు హుజురాబాద్‌ను రెండు కళ్లతో చూస్తూ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ప్రణవ్ కోరా రు. పార్టీలకు అతీతంగా హుజూ రాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉండా లని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సొంతం చేసుకుంటుందనీ నూతనంగా పద వి బాధ్యతలు స్వీకరించిన మున్సి పల్ పాలక వర్గానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం పొన్నం మాట్లాడుతూ హుజు రాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ సహకరి స్తామని తన మాటగా ప్రత్యేకంగా చెప్పా రని, ఎన్నికల వరకే రాజకీ యాలని, ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా పని చేయాలని పిలుపు నిచ్చారు.హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం 300 కోట్ల ప్రతిపాదనలు ఇచ్చారని,ఎంపీ సహకారం తో అభివృద్ధి చేస్తా మని,మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం దోహ దం చేస్తోందని అన్నారు.సీఎం రే వంత్ నాయకత్వంలో అనేక సంక్షే మ పథకాలు అమలు చేస్తోంద ని,ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఒక్కో హామీని నెరవేరుస్తున్నామ న్నారు. గత టిఆర్ఎస్ ప్రభు త్వం లో మున్సిపల్ చైర్మన్‌గా కమ లాపూర్ మండల మాదన్నపేట గ్రా మానికి చెందిన కన్న బిడ్డ రాధిక శ్రీనివాస్ ఐదు సంవత్సరాలు పరి పాలన సాగించారు. మొన్న జరి గిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుం డి గెలిసి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన సుహాసిని సైతం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన కన్న బిడ్డఎన్నిక కావడంతో రెండు పర్యాయాలు మండలానికి చెందిన అడబిడ్డలు చైర్మన్ లుగా ఎన్నిక కావడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నత్తనడకన కొనసాగుతున్న ధర్మారెడ్డిపల్లి కాలువ

అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వీడాలి

ఎమ్మెల్యే కాలువ పనులను వెంటనే పరిశీలన చేయాలి

వచ్చే పంటకు సాగునీటిని అందించాలని సిపిఎం డిమాండ్



**వలిగొండ, మార్చి 10 (నినాదం):** ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనుల నిర్మాణంలో ప్రభుత్వ అధికారుల కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని సంగెం గ్రామ పరిధిలోని ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ లు మాట్లాడుతూ ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను నవంబర్ 22న ప్రారంభించిన నేటికీ 20 శాతం కూడా పనులు పూర్తి కాలేదన్నారు. ఇప్పటికే రైతాంగం ఒక పంటను నష్టపోయిందని, ఇదే రకంగా పనులు కొనసాగితే మరో పంట నష్టపోయే అవకాశం ఉందని వెంటనే పనుల జాప్యంపై ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పనులను పరిశీలించాలని, త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో వైపున ధర్మారెడ్డిపల్లి కత్వ వద్ద నిర్మాణం చేస్తున్న సైడ్ వాల్ లో ఐరన్ వాడకుండానే కంకర సిమెంట్, డస్ట్ తో నిర్మిస్తున్నారని, అది ఏరకంగా నాణ్యత ఉంటుందని ప్రశ్నించారు. కాలువ మరమ్మత్తు పనుల వేగం కోసం అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈనెల 12న చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని, రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, నాయకులు ఆకుల మారయ్య, నారి రామస్వామి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, అంగిటి దేవేందర్ రెడ్డి, దేశపాక రవి, నారి జంగయ్య, రావుల ఈశ్వరయ్య, నారి వెంకటేష్, రోండి మల్లేశం, కేసాని మల్లయ్య, రైతులు పబ్బతి మల్లేశం, ఏనుగు రాంరెడ్డి, సుర్కంటి రామ చంద్రారెడ్డి, కీసరి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**చింతపల్లి, మార్చి 10 (నినాదం) :**
రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన కాయితి హైమవతి శ్రీనివాస్ రెడ్డి కి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటిలో ప్రతి పేదవాడు సుఖంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత,హౌసింగ్ ఏ ఇ .చందు, ఎంపిఓ ఇందుజా,కార్యదర్శి అశోక్ కుమార్,మర్రు పాండురం గారావు, మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ ఇడమోని వెంకటయ్య,మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణా రావు,మర్ల యాదగిరి,కొరివి యాదగిరి ,దాసరి మారయ్య,షైక్ బాలమీయ,



శివర్ల శంకర్ యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 10 ( నినాదం ) :-**
తొలి మహిళా ఉపాధ్యాయురాలు సాంఘిక సంస్కర్త బడుగు బలహీన వర్గాల నాయకురాలు సావిత్రిబాయి పూలే 129 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సంగారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గం. సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ గారి ఆధ్వర్యంలోఈరోజు సంగారెడ్డి విద్యుత్ కార్యాలయ ఆవరణలో గల మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జును పాటిల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు సుమారు 160సంవత్సరాల క్రితమే బడుగు బలహీన వర్గాలకు మరియు స్త్రీలకు ఎన్నో కష్టనష్టాలు కూర్చి విద్యాబోధన చేశారు మరియు బాల్య వివాహాలు వ్యతిరేకించారు తన భర్తతోపాటు ప్రతి ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్య పరిచారు 1890లో తన భర్త చనిపోతే చితికి నిప్పంటించి ఆదర్శ మహిళల గానిలబడ్డారు ఎన్నో సంస్కర్తలు చేసిన సావిత్రిబాయి పూలే గారు ఆదర్శ మహిళ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి ఉపాధ్యక్షులు



అంజయ్య కార్యదర్శులు శ్రీనివాస్ జగన్ గౌడ్ విశ్వపతిప్రభు సంగమేశ జిల్లామహిళా నాయకురాలు మంగ గౌడ్ జిల్లా కార్మిక విభాగ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### ప్రగతి ప్రణాళికలో
## ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి బ్యూరో , మార్చి 10 (నినాదం):-**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు విజయవంతంగా అమలు చేయడంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్‌లకు ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం ద్వారా పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లాల కలెక్టర్ల కు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణకు ఇప్పటికే షెడ్యూల్ ఖరారు చేయబడిందని, దాని ప్రకారం జూన్ 12వ తేదీ వరకు చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి అన్ని జిల్లాల అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సిఎస్ తెలిపారు. ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయని ఆయన




స్పష్టం చేశారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాలు, అలాగే సర్పంచులకు 2018 పంచాయతీ రాజ్ చట్టంపై , మున్సిపల్ కౌన్సిలర్లు మరియు చైర్మన్‌లకు 2019 మున్సిపల్ చట్టం పై, అదే విధంగా వారి విధులు, బాధ్యతలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఈ నెల 12వ తేదీన ప్రజాప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సిఎస్‌కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, సీపీఓ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలను చంపాడని వ్యక్తిపై కేసు

**మంచిర్యాల మార్చి 10(నినాదం):**



కుక్కలను చంపడంతో పోలీసులు ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ కాలని కి చెందిన శాతం రంజిత కుమార్ గత కొన్ని సంవత్సరాల నుండి రెండు కుక్కలను పెంచుకుంటున్నాడు. పందులను వ్యాపారం చేసే సారయ్య అను వ్యక్తి కాలని వారు చూస్తుండగా అట్టి రెండు కుక్కలు తీనే ఆహారం లో విషం కలిపి చంపినాడు. యజమాని ఇంటి బయటకు చూడగా రెండు కుక్కలు మృతి చెందాయి. యజమాని రంజిత్ కుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

### భక్తిశ్రద్ధల మధ్య
## సీతారాముల బ్రహ్మోత్సవాలు



**అశ్వాపురం, మార్చి 10 (నినాదం):**
మండలం పరిధిలోని మొండికుంట గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను దర్శించేందుకు గ్రామస్థులు మరియు పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం, ప్రత్యేక పూజలు, హోమాలు, పట్టు వస్త్రాల సమర్పణ వంటి పలు ధార్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి విశేష పూజలు నిర్వహించగా భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని పూజల్లో భాగస్వాములయ్యారు. ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తుల రాకపోకలతో పండుగ వాతావరణం నెలకొంది.అదేవిధంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. మొండికుంట గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తలసానాలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌటాలలో పలు కార్యాలయాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 10(నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కె. హరిత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ డాక్టర్ అందుబాటులో లేకపోవడాన్ని గమనించారు. డాక్టర్ పవన్ కళ్యాణ్ రాజీనామా చేయడంతో ప్రస్తుతం కేవలం సిబ్బంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హాస్పిటల్ రిజిస్టర్‌లను పరిశీలించిన కలెక్టర్ పలువురు సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో పాటు హాజరు పట్టికలో ఖాళీలు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ఏమి పద్ధతి అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. డాక్టర్ లేకపోవడంతో ఆయుష్ డాక్టర్ వారంలో మూడు రోజులు వస్తున్నట్లు సిబ్బంది తెలిపగా, ఆయుష్ అటెండర్ విధులకు రాకపోవడంతో గైర్హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ గది మూసి ఉండటంతో దానిని తెరిపించి పరిశీలించగా కంప్యూటర్, ప్రింటర్‌లపై ధూళి పేరుకుపోయి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ సిబ్బందిని ఘాటుగా మందలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ సెకండరీ హాస్టల్‌ను తనిఖీ చేసి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. గైర్హాజరు అయిన విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకుని వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు దగ్గరలోనే ఉన్నందున భయపడకుండా ప్రశాంతంగా చదువులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అలాగే మధ్యాహ్న భోజనం, ప్రహరీ గోడ నిర్మాణంపై కూడా ఆరా తీశారు.పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని పరిశీలించిన అనంతరం బీసీ బాలుర హాస్టల్‌ను సందర్శించారు.